# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



## యువరాజు గొఱ్ఱెల కాపరిగా మారుట

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: M. Maillot; Lazarus

దత్తత చేసుకున్న వారు: E. Frischbutter; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.


ఒకదినాన్న
ఐగుప్తీయుడొకడు
ఒక హెబ్రీయుని
కొట్టగా మోషే
చూశాడు.


మోషే ఫరో మందిరములో
పెరిగినను తానుకూడా
ఒక హెబ్రీయుడినన్న
సంగతిని మోషే
మరిచిపోలేదు.

అటుఇటు చూచి యెవడునూ లేకపోగా మోషే ఆ ఐగుప్తీయుని చంపి యిసుకలో కప్పిపెట్టాడు.



మరుసటిదినమున మోషే ఇద్దరు హెబ్రీయులు పోట్లాడుకోవడం చూసి వారిని సమాధానపరచుటకు ప్రయత్నించగా వారిలో అన్యాయము చేసినవాడు “నీవు ఐగుప్తీయుని చంపినట్లు నన్నుకూడా నీవు చంపాలనుకుంటున్నావా?”



అని మోషేతో అన్నాడు. అందుకు మోషే తాను చేసిన విషయం అందరికీ  ఫరోకు కూడా తెలిసిపోయిందని భయపడి మిద్యాను దేశానికి పారిపోయాడు.



మోషే ఒక బావి వద్ద విశ్రాంతి తీసుకొనుచుండగా, మిద్యాను యాజకుని ఏడుగురు కుమార్తెలు తమతండ్రి మందకు పెట్టుటకు తొట్లను నీళ్ళతో నింపుతున్నారు.



ఇంతలో కొందరు మంద కాపరులు వచ్చివారిని
తోలివేయగా మోషే లేచి వారికి సహాయము
చేసి మందకు
నీళ్ళుపెట్టాడు.





“ఈరోజు ఇంత త్వరగా ఇంటికి ఎలా రాగలిగారు?” అని రగూయేలు తన కుమార్తెలను అడిగాడు. అప్పుడువారు మోషే గురించి వివరించగా “అతనిని త్వరగా తీసుకొనిరండి” అని వారితో అన్నాడు.


యిత్రో అని పిలువబడిన
రగూయేలుతో నివసించుటకు
మోషే సమ్మతించాడు. ఆ
తరువాత రగూయేలు
యొక్క పెద్ద
కుమార్తెను
మోషే వివాహం
చేసుకొన్నాడు.

కొంతకాలం తరువాత
ఐగుప్తురాజైన ఫరో
చనిపోయాడు.



ఇశ్రాయేలీయులు తాము
చేయుచున్న వెట్టిపనులను
బట్టి దేవునికి మొరపెట్టగా



దేవుడు వారి
ప్రార్ధనను విన్నాడు.

హెబ్రీయులను బానిసత్వమునుండి
విడిపించుటకు దేవుడు తనను ఏ
విధంగా వాడుకోబోతున్నాడో
మోషేకు తెలియదు.



తాను ఐగుప్తును విడిచి
నలుబది సంవత్సరాలు అయింది.
తానిప్పుడు తన మామ మందను
మేపుతున్నాడు. తన ప్రజలకు
మోషే దూరంగా ఉన్నాడు.



ఒకరోజు మోషే మండుచున్న పొదను చూశాడు. ఆ పొద మండుచున్నది గాని కాలిపోవడం లేదు.



మోషే దానిని తెలుసుకోవాలనుకున్నాడు.



మోషే పొద దగ్గరకు రాగా దేవుడు పొదలోనుండి
“మోషే మోషే” అని పిలిచాడు. అందుకు మోషే
“చిత్తము ప్రభువా” అన్నాడు.



అప్పుడు దేవుడు “దగ్గరకు రావద్దు”
“నీపాదములనుండి నీ చెప్పులను విడువుము,
నీవు నిలిచియున్న స్థలము పరిశుద్ధ ప్రదేశము”
అని మోషేతో అన్నాడు.



దేవుడు మోషేతో- ఐగుప్తులోనుండి నా
ప్రజలను విడిపించుటకై నేను నిన్ను ఫరో
వద్దకు పంపుతాను అన్నాడు.
అందుకు మోషే భయపడ్డాడు.




అప్పుడు దేవుడు మోషేకు తన గొప్ప శక్తిని చూపించాడు. మోషే కఱ్ఱను పాముగా మార్చాడు.

మోషే ఆ పాముతోకను పట్టుకొనగానే అది మరలా
కఱ్ఱగా మారింది. దేవుడు మరియొక సూచనను
మోషేకు యిచ్చాడు.



“నీ చెయ్యి నీ రొమ్మున ఉంచుకో” అని దేవుడు మోషేకు ఆజ్ఞాపించాడు. మోషే ఆలాగు చేయగా అతని చెయ్యికి కుష్ఠు వచ్చింది.



మోషే మరలా తన చేతిని రొమ్ముమీద ఉంచగా అది మామూలు చెయ్యిగా అయింది.



మోషే ఇంకనూ సాకులు చెప్పసాగాడు. దేవుడు మోషే మీద కోపించి నీ అన్నయైన అహరోనుకు నీవు మాటలను అందించవలెను, అతడు నీకు నోరుగా ఉంటాడు అని చెప్పాడు.





మోషే మామయ్యైన యిత్రో
యొద్దకుపోయి అతని దగ్గర
సెలవు తీసుకొని తన
కుటుంబముతో
కలిసి ఐగుప్తుకు
ప్రయాణమయ్యాడు.

దేవుడు అహరోనును మోషేవద్దకు నడిపించాడు. దేవుని పర్వతము మీద అహరోను మోషేను కలిసికొనినప్పుడు ఐగుప్తులో ఉన్న హెబ్రీయులను విడిపించుటకు దేవుడు కలిగియున్న ప్రణాళికను అహరోనుతో చెప్పాడు.



వీరిద్దరూ కలిసి హెబ్రీయుల పెద్దలయొద్దకు వెళ్ళి
దేవుడు తమతో చెప్పిన విషయాలను
చెప్పగా తమకు సహాయము
చేయుటకు దేవుడే వీరిని
పంపాడని వారు
తెలుసుకొన్నారు.
వారు తలవంచి
దేవునికి
నమస్కారము
చేశారు.



మోషే, అహరోనులు ఫరో యెదుట ధైర్యముగా నిలబడి “నాప్రజలను పోనిమ్ము” ...



... అని దేవుడు సెలవిచ్చుచున్నాడు
అని ఫరోతో అన్నారు.



“నేను ఇశ్రాయేలీయులను వెళ్ళనివ్వను”
అని ఫరో వారికి సమాధానమిచ్చాడు.
ఫరో దేవునికి లోబడలేదు.



ఫరోను మార్చుటకు దేవుడు తన శక్తిని చూపాల్సిన సమయం వచ్చింది.



యువరాజు గొఱ్ఱెల కాపరిగా మారుట

ఈ కథను మనము బైబిలులో

నిర్గమకాండము 2-5 అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ంల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16